# పత్రికా ప్రకటన

తేది.30.12.2017.

## వాయిస్ కాల్స్ ద్వారా మోసం చేస్తున్న 9 మంది నిందితుల అరెస్ట్

***ల్యాప్‌ట్యాప్‌లు-3, రూటర్‌లు-10, మోనెటర్స్-2, సిమ్ రూటర్స్-6, బ్యాటరీస్-3, ఎతర్ నెట్ కన్వెటర్స్-5, సి.పి.యులు-9, కారు-1, స్విచ్‌లు-3, టోనుడు డాంగెల్స్-9, హార్డ్ డిస్క్-2, కీబోర్డులు-3, పాస్‌పోర్టులు-2, బ్యాంక్ పాస్ బుక్కులు-2, బ్యాంక్ చెక్‌బుక్కులు-1, వేలిముద్ర మిషన్‌లు-7, జియో డాంగెల్స్-3, ఫోన్‌లు- 25 , సిమ్‌లు -615 మరియు నగదు రూ.4,000 స్వాధీనం***

విజయవాడ నగరంలో వాయిస్ కాల్స్ ద్వారా కొత్త తరహాతో మోసాలకు పాల్పడుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు సూర్యారావు పేట పోలీసులు సయుక్తంగా ది.29.12.2017న ఉదయం సుమారు 09.00 గంటల సమయంలో విజయవాడ విష్ణువర్ధానరావు వీదిలొ గల బ్యాక్ ఆఫ్ బరోడా ముందు గల ఒక ఇంటిలో మొదటి అంతస్తులో దాడులు నిర్విహించగా రహస్యంగా కాల్‌రూటింగ్ సిమ్ రూటర్స్, ల్యాఫ్‌ట్యాఫ్‌లు, మోనిటర్స్, నెట్ కన్వెటర్స్ రూటర్స్, బ్యాటరీస్, సి.పి.యు, స్విచ్‌లు, డాంగెల్స్, హార్డ్ డిస్క్, సెల్‌ఫోన్‌లు, వివిద రకాల సిమ్‌లను మరియు వివిధి రకాల సాంకేతిక పరిగ్ఞానాన్ని ఉపయోగించుట ద్వారా గవర్నమెంట్‌కు రావలసిన ఆదాయాన్ని హవాలా ద్వారా వీరు అక్రమ మార్గంలో సంసాదిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు వీరిని అరెస్టు చేయడం జరిగింది.

1) విజయవాడ, వెల్లంక రామమోహనరావు వీదికి చెందిన ముసునూరి హరికృష్ణ (43), కేబుల్ ఆపరేటర్
2) విజయవాడ, రామవరప్పాడుకు చెందిన చెరుకూరి శ్రీకర్ (36), వ్యాపారం
3) గుంటూరు జిల్లా, ఉండవల్లికి చెందిన కంచర్ల చిరంజీవి (37), రియల్ ఎస్టేట్
4) విజయవాడ చిట్టి నగర్‌కు చెందిన పసుమర్తి శ్రీను (29), సిమ్ కార్డుల వ్యాపారం
5) విజయవాడ చిట్టి నగర్‌కు చెందిన తుపాకుల నాగరాజు (27), సిమ్ కార్డుల వ్యాపారం
6) విజయవాడ, పాత రాజరజేశ్వరీ పేటకు చెందిన అడ్డా శివరామ కృష్ణ (24), సిమ్ కార్డుల వ్యాపారం
7) విజయవాడ, జకంపూడికి చెందిన కట్రావత్ లవనాయక్ (19), సిమ్ కార్డుల వ్యాపారం
8) విజయవాడ, గొల్లపూడికి చెందిన ఉయ్యాల అనీల్ కుమార్ (20), సిమ్ కార్డుల వ్యాపారం
9) విజయవాడ, సున్నపుబట్టీల సెంటర్‌కు చెందిన గిన్ని సాయికుమార్ (19), సిమ్ కార్డుల వ్యాపారం

విచారణలో..పైవారు అందరు కలసి ప్రభుత్వనుండి ఎటువంటి అనుమతి తీసుకోకుండా వేరు వేరు దేశాలనుండి వచ్చు కాల్స్‌ను వీరు ముందుగా వివిధ రకాల సాంకేదిక పరిగ్ఞానం ఉపయోగించి కాల్‌రూటింగ్ ద్వారా కాల్‌ను డైవట్ చేస్తు ముందుగా వి.ఓ.ఐ.పి (వాయిస్ ఓవర్ ఇంటర్ నెట్ ప్రొటో కాల్) ద్వారా ఆన్‌లైనులో రూటింగ్ ద్వారా ఇంటర్‌నేషనల్ కాల్స్ ఎక్కడనుండి వస్తున్నాయో తెలియకుండా అక్రమంగా సంపాదించిన సిమ్‌ల ద్వారా కాల్‌రూటింగ్ చేస్తున్నారు. వీరు ఉపయోగిస్తున్న సిమ్‌లను వేలిముద్రలు వేయు పరికరం ద్వారా ముందుగా కస్టమర్‌లకు తెలియకుండా ఒకే ఐడీతో ఎక్కువ సిమ్‌లను యాక్టివేషన్ చేస్తారు. ఈ విధంగా సేకరించిన సిమ్ములను కాల్ రూటింగ్ రూటర్ నందు వేసి ముందుగా పచ్చిన వాయిస్ కాల్‌ను వీరు ఇతర మార్గాల ద్వారా కస్టమర్లకు కాల్‌ను డైవట్ చేస్తారు. దీని వలన కాల్ ఎక్కడ నుండి వస్తున్నది అనేది గవర్నమెంట్‌కు తెలియకుండా వీరు అక్రమం మార్గంలో దనాన్ని అర్జిస్తున్నారు.

ఈ క్రమంలో పైనిందితులు కాల్ రూటింగు చేసినందుకు నిమషానికి 20 పైసలు చోప్పున నెలకు రూ.2,10,000ల మరియు అంత కంటే ఎక్కువగా అక్రమమార్గంలో ధనాన్ని సంపాదించడం జరుగుతుంది. వీరు 1-1/2 సం॥ నుండి సుమారు రూ.16 లక్షలు సంపాదించినారు.

వాస్తవంగా గవర్నమెంటుకు నిమషానికి 50 పైసలు నెట్‌వర్క ప్రోవైడర్స్ చెల్లించవలసి ఉన్నది. ఇంటర్‌నేషనల్ కాల్స్ ఎక్కడనుండి వస్తున్నాయో లోకల్‌లో ఉన్న నెట్‌వర్క ప్రొవైడర్స్ కనిపెట్టడం కష్టతరం అవుతుంది. ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టడం జరుగుతుంది.

ఈ నేపధ్యంలో సూర్యారావు పేట పోలీసువారికి అందిన సమాచరం మేరకు పట్టుబడిన వారి వద్దనుండి ***ల్యాప్‌ట్యాప్‌లు-3, రూటర్‌లు-10, మోనెటర్స్-2, సిమ్ రూటర్స్-6, బ్యాటరీస్-3, ఎతర్ నెట్ కన్వెటర్స్-5, సి.పి.యులు-9, కారు-1, స్విచ్‌లు-3, టోనుడు డాంగెల్స్-9, హార్డ్ డిస్క్-2, కీబోర్డులు-3, పాస్‌పోర్టులు-2, బ్యాక్‌పాస్ బుక్కులు-2, బ్యాంక్ చెక్‌బుక్కులు-1, వేలిముద్ర మిషన్‌లు-7, జియో డాంగెల్స్-3, ఫోన్‌లు- 25, సిమ్‌లు -615 మరియు నగదు రూ4,000లు స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేయడం జరిగింది.***

---xx---